ప్రతి అక్షరం ప్రజాహితం

RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి -01 సంచిక - 207 బుధవారం 20 మార్చి 2024, ఎడిటర్: సీఎం. శ్రీనివాస్ , పేజీలు - 4 , వెల -03/-

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక


# వైసీపీకి షాక్.. షర్మిల ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే ఆర్థర్..!



**ఆంధ్ర ప్రగతి/అమరావతి మార్చి 19:** సార్వత్రిక ఎన్నికల ముందు అధికార వైసీపీకి మరో ఎదురు దెబ్బ తగిలింది. కర్నూల్ జిల్లా, నందికొట్కూరు ఎమ్మెల్యే వైసీపీకి రాజీనామా చేశారు.వైఎస్ షర్మిల సమక్షంలో ఆర్థర్ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.ఆర్థర్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు షర్మిల. నందికొట్కూరు ఎమ్మెల్యే టికెట్ దక్కకపోవడంతోనే ఆయన వైసీపీకి రాజీనామా చేసినట్టు తెలుస్తోంది. ఇక కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే ఆర్థర్ మాట్లాడుతూ..ఐప్యాక్ సర్వేలో తనకే ఎక్కువ శాతం అనుకూలంగా రిజల్ట్ వచ్చిందని అయిన తనకు టికెట్ ఇవ్వడానికి జగన్ నిరాకరించారని ఆయన తెలిపారు.నందికొట్కూరులో ఎప్పటి నుంచో ఇంఛార్జ్ పెత్తనం కొనసాగుతూనే ఉందన్నారు. నందికొట్కూరు టికెట్ ఇస్తాం కానీ.. పాలన బాధ్యతలు వేరేవారికి అప్పగిస్తామని నియోజకవర్గ సమన్వయకర్త రామసుబ్బారెడ్డి మాటలు విని తాను షాకయ్యానన్నారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ తనకు ఎలాంటి అధికారులు లేకుండా చేశారని ఆర్థర్ చెప్పుకొచ్చారు. వైసీపీలో ఇమడలేకనే బయటకు వచ్చినట్టు ఎమ్మెల్యే తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయడం ఒక్క కాంగ్రెస్ పార్టీ వల్లే అవుతుందని.. అందుకే తనకు వేరే పార్టీల నుంచి ఆఫర్లు వచ్చినప్పటికీ కాంగ్రెస్ పార్టీలోనే చేరానని ఆర్థర్ చెప్పారు.కాంగ్రెస్‌లో చేరిన ఆర్థర్‌కు నందికొట్కూరు నియోజకవర్గం బాధ్యతలు ఇచ్చే అవకాశం ఉంది. ఆయన వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ తరుఫున నందికొట్కూరు నుంచి పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే నందికొట్కూరులో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి కీలక నేతగా ఉన్నారు. గత ఎన్నికల్లో ఆర్థర్ గెలుపుకు కృషి చేసిన బైరెడ్డే.. ఇప్పుడు ఆయనకు టికెట్ రాకుండా అడ్డుకున్నారని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత ఆర్థర్, బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి వర్గాల మధ్య అధిపత్యపోరు తలెత్తింది. పార్టీ అధిష్టానం బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి వర్గానికే మద్దతుగా నిలవడంతో ఎమ్మెల్యే ఆర్థర్ నియోజకవర్గంలో ఒంటరయ్యారు.ఇదే సమయంలో ఇటీవల ప్రకటించిన అభ్యర్థుల జాబితాలో తన పేరు లేకపోవడంతో మనస్థాపం చెందిన ఆర్థర్ వైసీపీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# ఏపీలో ఆ పార్టీకి అత్యధిక సీట్లు...

## - తాజా సర్వేలో సంచలన విషయాలు..!



**ఆంధ్ర ప్రగతి/అమరావతి మార్చి 19:** ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఇటీవల కేంద్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. దీని ప్రకారం సరిగ్గా నెల రోజుల ఏపీలో తరువాత ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుంది.మే 13వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అన్ని పార్టీలు ఇప్పటికే అలర్ట్ అయ్యాయి. ప్రధాన పార్టీలైన టీడీపీ, వైసీపీ, జనసేన ఎన్నికల సమరానికి సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే ఆ పార్టీలు తమ అభ్యర్థులను దాదాపుగా ప్రకటించేశాయి. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ–జనసేన–బీజేపీ కలిసి పోటీ చేస్తున్నాయి. ఎన్డీఏ కూటమిగా బరిలోకి దిగుతున్నాయి. అధికార వైసీపీ మాత్రం ఒంటరిగానే పోటీ చేస్తోంది. మరో వైపు కాంగ్రెస్ పార్టీ కూడా ఒంటరిగానే రంగంలోకి దిగేందుకు సిద్ధమవుతోంది. కాంగ్రెస్ పార్టీ వైఎస్ షర్మిల నేతృత్వంలో మొదటి సారిగా తన అదృష్టాన్ని పరీక్షించుకోనుంది. ఇప్పటికే ఆ పార్టీ పలు హామీలను ప్రకటించడంతో పాటు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేసింది. కాగా.. ఏపీలో ఏ పార్టీ అధికారం చేపడుతుంది ? ఏ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయని వివరాలు 2లో



# 22 నుంచి ప్రజాగళం వినిపించేందుకు చంద్రబాబు సిద్ధం..!

**ఆంధ్ర ప్రగతి/అమరావతి మార్చి 19:** దేశంలో లోక్‌సభ ఎన్నికలతో పాటే.. ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసింది కేంద్ర ఎన్నికల సంఘం. దాంతో.. ఎన్నికల ప్రచారంలో జోరందుకుంటున్నాయి రాజకీయ పార్టీలు.ఎలాగైనా అధికారాన్ని నిలబెట్టుకోవాలని వైసీపీ వ్యూహాలను సిద్ధం చేసింది.. మరోవైపు తాము అధికారంలోకి వచ్చేందుకు ప్రతిపక్ష పార్టీలు ఉమ్మడిగా పోటీ చేస్తున్నాయి. ఇప్పటికే టీడీపీ, జనసేన, బీజేపీలు సీట్లను దాదాపుగా పంచుకున్నాయి. ఎంపీ అభ్యర్థులను కూడా ప్రకటించనున్నారు. ఈ నేపథ్యంలోనే టీడీపీ అధినేత చంద్రబాబు ప్రజల్లోకి వెళ్తున్నారు. ఈ నెల 22వ తేదీ నుంచి ఎన్నికల ప్రచారంలో మరింత దూకుడుగా పాల్గొననున్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా రోజుకు మూడు నియోజకవర్గాల్లో పర్యటించేలా టీడీపీ అధినేత చంద్రబాబు ప్రణాళికను రూపొందించారు. ప్రజాగళం పేరుతో నియోజకవర్గాల్లో వరుస సభలు నిర్వహించనున్నట్లు టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పలువురు నేతలతో సమావేశం అయ్యారు. మూడు పార్టీల ఆధ్వర్యంలో చిలకలూరి పేటలో ఆదివారం సభ విజయవంతం కావడం టీడీపీలో మరింత ఉత్సాహాన్ని నింపిందని ఆ నాయకులు పేర్కొన్నారు. అయితే.. ఎన్నికల్లో భాగంగా ప్రతిరోజూ ఉదయం ఒక నియోజకవర్గంలో పార్టీ శ్రేణులతో చంద్రబాబు సమావేశం నిర్వహిస్తారు. బూత్ కన్వీనర్ మొదలుకొని మండల పార్టీ అధ్యక్షుడి వరకు వేల మంది పార్టీ శ్రేణులు, నాయకులతో సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేస్తారు చంద్రబాబు. ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అంశాలు, విధానపరమైన నిర్ణయాలతో పాటు హామీలు, ఎన్నికల్లో ఎలా పనిచేయాలనే విషయాలను చంద్రబాబు వివరిస్తారు. మధ్యాహ్నం సమయంలో ఒక నియోజకవర్గం, సాయంత్రం మరో నియోజకవర్గాల్లో రోడ్‌షోలు నిర్వహించనున్నారు. ప్రతి రోజు చివరగా పర్యటించే నియోజకవర్గంలో రాత్రి బస చేస్తారు. దాదాపు రాష్ట్రంలో 20 రోజుల పాటు 60 నియోజకవర్గాల్లో పర్యటించేలా టీడీపీ అధినేత చంద్రబాబు రూట్‌మ్యాప్‌ను సిద్ధం చేశారు. ఇక తొలి విడత తర్వాత కొంత గ్యాప్ ఇచ్చి రెండో దశ పర్యటనను ఖరారు చేయనున్నట్లు టీడీపీ వర్గాలు చెబుతున్నాయి.ఏపీ అసెంబ్లీ ఎన్నికలతో పాటు.. లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి సత్తా చాటబోతున్నాయని చంద్రబాబు దీమా వ్యక్తం చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీఏకు 400 స్థానాలు.. ఏపీలో టీడీపీ కూటమికి 160 స్థానాలు దక్కాలన్న లక్ష్యంతో యాత్రలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఇక ఏపీలో టీడీపీ కూటమి గెలిచే సానుకూల వాతావరణం ఉందనీ.. ప్రజలు మద్దతుగా ఉన్నారని ఆయన చెప్పారు. అందుకే గెలిచే సీట్ల సంఖ్య తగ్గడానికి అస్సలు వీలు లేకుండా కష్టపడి పనిచేయాలని పార్టీ నాయకులకు చంద్రబాబు సూచించారు.

# పవన్ కాపు అయితే.. నేను కాపు ఆడపడుచును..

## - పిఠాపురం అభ్యర్థి ఆసక్తికర వ్యాఖ్యలు..!!



**ఆంధ్ర ప్రగతి/అమరావతి మార్చి 19:** ఏపీ పాలిటిక్స్‌లో ఇప్పుడు అందరీ చూపు పిఠాపురం పైనే ఉన్నాయి. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పోటీ చేస్తున్న ఈ నియోజకవర్గం నుంచి ఎవరు పోటీ చేస్తారో అని అంతా ఉత్కంఠ ఉండేది.పవన్ కళ్యాణ్‌పై కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం పోటీ చేసే అవకాశం ఉందని కూడా ఒక ప్రచారం జరిగింది. సరిగ్గా వచ్చే ఎన్నికల్లో పోటీ చేయబోయే అభ్యర్థుల ప్రకటన చేయడానికి కొద్దిరోజుల ముందే ముద్రగడ వైసీపీలో చేరడంతో అదే జరగబోతుందని అనుకున్నారు. కానీ అనూహ్యంగా కాకినాడ ఎంపీగా ఉన్న వంగా గీతనే పిఠాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా జగన్ ఖరారు చేశారు. దీంతో పవన్ కళ్యాణ్‌కు వంగా గీత ఎంతవరకు పోటీ ఇవ్వగలదని అంతా చర్చించుకుంటున్నారు. ఈ క్రమంలోనే వంగా గీత ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. పవన్ కాపు అయితే.. తాను కాపు ఆడపడుచును అని తెలిపారు.మంగళవారం మీడియాతో మాట్లాడిన పిఠాపురం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీత.. వంద శాతం కాపుల మద్దతు తనకే ఉందని స్పష్టం చేశారు. మిగతా కులాల్లోనూ తనను అభిమానించేవారు ఉన్నారని తెలిపారు. ఓ కులాన్ని, వర్గాన్ని టార్గెట్ చేస్తూ పోటీ చేయడం ఎంతవరకు సమంజసమో ప్రత్యర్థులు నిర్ణయించుకోవాలని హితవు పలికారు. మాటలు చెప్పి వెళ్లిపోయేవారిని ప్రజలు ఎప్పటికీ నమ్మరని తెలిపారు.

# ఈనెల 27 నుండి మేమంతా సిద్ధం పేరుతో సీఎం జగన్ బస్సు యాత్ర

**ఆంధ్ర ప్రగతి/తాడేపల్లి మార్చి 19:** ఎన్నికల షెడ్యూల్ విడుదలైన మరుక్షణం నుంచే ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల వేడి మొదలయ్యింది. పార్టీలన్నీ ఎన్నికల సమరాంగణం కోసం సంసిద్ధమవుతున్నాయి.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచారానికి సిద్ధమవుతున్నారు. ఈ నెల 27వ తేదీ నుంచి మేమంతా సిద్ధం పేరుతో మొదటి విడత ఎన్నికల ప్రచారంలో పాల్గొనబోతున్నారని సమాచారం. రాయలసీమ నుంచే జగన్ యాత్రను ప్రారంభిస్తారని పార్టీ వర్గాలు అంటున్నాయి. బస్సు యాత్ర ప్రారంభానికి ముందు ముఖ్యమంత్రి జగన్ ఇడుపులపాయలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఘాట్‌ను సందర్శిస్తారు.అక్కడి నుంచే బస్సు యాత్రను మొదలుపెడతారు. పులివెందుల, కమలాపురం నియోజకవర్గాల మీదుగా జగన్ ప్రొద్దుటూరుకు చేరుకుంటారు. ప్రొద్దుటూరులోనే తొలి బహిరంగ సభ జరుగుతుంది. మరుసటి రోజు అంటే 28వ తేదీన నంద్యాల, 29వ తేదీన కర్నూలు, 30వ తేదీన హిందూపురం పార్లమెంటరీ స్థానాల పరిధిలో బస్సు యాత్ర కొనసాగుతుంది. అలాగే సిద్ధం సభలు జరిగిన చోట్ల బహిరంగ సభలు ఉండవని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పూర్తి రూట్ మ్యాప్, జగన్ ఎన్నికల ప్రచారం షెడ్యూల్‌ను మంగళవారం సాయంత్రం విడుదల చేస్తారు. బస్సు యాత్ర ప్రకటన రావడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం వచ్చింది.




# భారత్‌కు నరేంద్ర మోడీ లాంటి అత్యంత శక్తివంతమైన ప్రధాని అవసరం



2లో

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

బుధవారం 20 మార్చి 2024

# భారత్‌కు నరేంద్ర మోడీ లాంటి అత్యంత శక్తివంతమైన ప్రధాని అవసరం

**- మోదితోనే దేశం అభివృద్ధి - మూడో సారి ప్రధాని మోది - భావితరాల భవిష్యత్తు బాగుండాలంటే మోదినీ ఆశీర్వదించండి - సినీనటుడు మోహన్ బాబు పుట్టినరోజు వేడుకల్లో అభిరుచి మధు - విలక్షణ నటుడు మోహన్ బాబును ఆశీర్వదించిన ప్రముఖులు**







**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 19:** దేశానికి మోది లాంటి ప్రధాని అవసరమని, మోదితోనే దేశం అభివృద్ధి చెందుతుందని సినీనటుడు మోహన్ బాబు పేర్కొన్నారు.తిరుపతి లోని మోహన్ బాబు యూనివర్సిటీలో ఆయన జన్మ దిన వేడుకల్లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి మోది లాంటి ప్రధాని ఎంతో అవసరమని అన్నారు,మోది తోనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు,భావితరాల భవిష్యత్తు బాగుండాలంటే మూడో సారి మోదినీ ప్రధానిగా చేసుకోవాల్సిన అవసరం అందరికీ వుందని అన్నారు.ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలు భారత దేశం వైపు చూసే విధంగా చేసిన ఘనత మోది కి దక్కుతుందని అన్నారు.భారతీయులుగా పుట్టిన మనమందరము గర్వించాలని అన్నారు.ఈ సందర్భంగా అభిరుచి మదు తో మాట్లాడుతూ మంచి నిర్ణయం తీసుకున్నావని మెచ్చుకుంటూ పదవుల కంటే బిజెపినీ నమ్ముకోవాలని సూచించారు. సినీరంగంలో విలక్షణ నటుడిగా పేరు ప్రతిష్టలు తెచ్చుకున్న సినీనటుడు మంచు మోహన్ బాబు పుట్టిన రోజు వేడుకల్లో నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు పాల్గొన్నారు.చిత్తూరు జిల్లా తిరుపతి సమీపంలోని మోహన్ బాబు యూనివర్సిటీలో వేలాది మంది విద్యార్థులు,సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు,అభిమానుల మధ్య కేకు కట్ చేశారు. మోహన్ బాబు కుటుంబంతో ఆత్మీయ సంభందాలు అభిరుచి మదుకు వుండడంతో వారి కుటుంభం లో ఏ కార్యక్రమం జరిగినా నా కుటుంబంలో జరుగుతుంది అనే విధంగా చూసుకునే వారు. గతంలో మా ఎన్నికల్లో మంచు విష్ణు కు అండగా వుంది అన్ని విషయాలు చూసుకునే వారు.పలువురు ప్రముఖులు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు శిష్యుడిగా,వీరాభిమాని గా ఉంటూ చిన్న,చిన్న వేషాలు వేస్తూ తనకంటూ ఒక స్థానం సినీ ప్రపంచంలో గుర్తింపు తెచ్చుకున్నారు అన్నారు.కలామ తల్లిని,సీనియర్ సినీ పెద్దల సలహాలు,సూచనలు తీసుకుంటూ విలన్ పాత్రలు,భారీ డైలాగ్ కింగ్‌గా పేరుతెచ్చుకున్నారు పేర్కొన్నారు.సినీ రంగం, రాజకీయం, విద్యా సంస్థలు ఏర్పాటు చేసి మోహన్ బాబు విద్యా సంస్థలు అంటే ఒక బ్రాండ్ అంబాసిడర్ గా పేరుతెచ్చుకున్నారు అన్నారు.వారసత్వంగా మంచు విష్ణు,మంచు మనోజ్,మంచు లక్ష్మి లను సినీ రంగానికి పరిచయం చేశారన్నారు.మోహన్ బాబు విద్యా సంస్థల్లో చదివిన విద్యార్థులు ఉన్నతస్థాయికి చేరుకున్నారని అన్నారు.సినీ, రాజకీయ, విద్యా సంస్థల ప్రముఖుల సమక్షంలో అంగరంగ వైభవంగా, కన్నుల పండువుగా పుట్టినరోజు వేడుకలు జరిగాయి.వేడుకల్లో చిత్తూరు జిల్లాకు చెందిన తెలుగుదేశం, వైసిపి,జన సేన, బిజెపి,వామపక్ష నాయకులు పాల్గొన్నారు. పుట్టినరోజు వేడుకల్లో నంద్యాల బిజెపి పట్టణ అధ్యక్షులు కసెట్టీ చంద్ర శేఖర్, బాలన్న,లక్ష్మీరెడ్డి,సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో ఆ పార్టీకి అత్యధిక సీట్లు...

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికే పలు సర్వే సంస్థలు అంచనాలను వెల్లడించాయి. ఇటీవల ఒక టీవీ' కూడా ఇలాంటి సర్వే జరిపి, ఫలితాలను విడుదల చేసింది. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడానికి ముందే ఈ సంస్థ ఏపీలో సర్వే మొదలుపెట్టింది. ఫిబ్రవరి 15వ తేదీ నుంచి మార్చి 15వ తేదీ వరకు ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించింది. అయితే కాంగ్రెస్ పార్టీ ఇంకా తమ అభ్యర్థులను ప్రకటించలేదు. కాబట్టి ఈ ఎన్నికల సర్వేలో కాంగ్రెస్ పార్టీ చూపే ప్రభావంపై అభిప్రాయాలు తీసుకోలేదు. ప్రధానంగా ఈ సర్వే వైసీపీతో పోలిస్తే ఎన్డీఏ కూటమికి అధిక స్థానాలు వస్తాయని పేర్కొంది. ఎన్డీఏ కూటమి మొదటి స్థానంలో, వైసీపీ రెండో స్థానంలో నిలుస్తుందని, కొన్ని స్థానాల్లో టఫ్ ఫైట్ ఉంటుందని వెల్లడించింది. మొత్తంగా ఏపీలో ఉన్న మూడు ప్రాంతాలను ఆధారంగా సర్వే ఫలితాలను ప్రకటించింది. ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం జిల్లాలోని పది స్థానాల్లో ఎన్డీఏ కూటమి 5 స్థానాల్లో విజయం సాధిస్తుందని పేర్కొంది. వైసీపీ 3 స్థానాలు గెలుచుకుంటుందని పేర్కొంది. అయితే 2 స్థానాల్లో టఫ్ ఫైట్ ఉంటుందని సర్వే అంచనా వేసింది. అలాగే విజయనగరం జిల్లాలో 9 స్థానాల్లో ఎన్డీఏ కూటమికి 4, వైసీపీకి 4 స్థానాలు వస్తాయని, 1 స్థానంలో టఫ్ ఫైట్ ఉంటుందని పేర్కొంది. విశాఖపట్నంలో 15 స్థానాల్లో ఎన్డీఏ కూటమికి 7, వైసీపీకి 5 సీట్లు వస్తాయని 3 చోట్ల టఫ్ ఫైట్ ఉంటుందని తెలిపింది. కోస్తాంధ్రలోని తూర్పు గోదావరి జిల్లాలో ఉన్న 19 స్థానాల్లో ఎన్డీఏ కూటమికి 7, వైసీపీకి 5 వస్తాయని, 7 చోట్ల టఫ్ ఫైట్ ఉంటుందని వెల్లడించింది. అలాగే పశ్చిమ గోదావరి జిల్లాలోని 15 స్థానాల్లో ఎన్డీఏ కూటమికి 9, వైసీపీకి 2, 4 చోట్ల టఫ్ ఫైట్ ఉంటుందని పేర్కొంది. కృష్ణా జిల్లాని 16 స్థానాల్లో ఎన్డీఏ కూటమికి 9, వైసీపీకి 4, 3 చోట్ల టఫ్ ఫైట్ ఉంటుందని సర్వే అంచనా వేసింది.గుంటూరు జిల్లాలోని 17 సీట్లలో ఎన్డీఏ కూటమికి 11, వైసీపీకి 2 సీట్లు వస్తాయని 4 చోట్ల టఫ్ ఫైట్ ఉంటుందని సర్వే వెల్లడించింది. ప్రకాశం జిల్లాలోని 12 స్థానాల్లో ఎన్డీఏ కూటమికి 6, వైసీపీకి 3, 3 చోట్ల టఫ్ ఫైట్ ఉంటుందని పేర్కొంది. నెల్లూరు జిల్లాలోని 10 స్థానాల్లో ఎన్డీఏ కూటమికి 4, వైసీపీకి 4, 2 స్థానాల్లో టఫ్ ఫైట్ ఉంటుందని వెల్లడించింది. అలాగే చిత్తూరు జిల్లాలోని 14 స్థానాల్లో ఎన్డీఏ కూటమికి 7, వైసీపీకి 6, 1 స్థానంలో టఫ్ ఫైట్ ఉంటుందని సర్వే చెప్పింది. కడప జిల్లాలోని 10 సీట్లలో ఎన్డీఏ కూటమికి 2, వైసీపీకి 4, 4 చోట్ల టఫ్ ఫైట్ ఉంటుందని తెలిపింది. కర్నూలు జిల్లాలోని 14 స్థానాల్లో ఎన్డీఏ కూటమికి 4, వైసీపీకి 8, 2 చోట్ల టఫ్ ఫైట్ ఉంటుందని పేర్కొంది. అనంతపురం జిల్లాలో ఉన్న 14 సీట్లలో ఎన్డీఏ కూటమికి 6, వైసీపీకి 6, 3 చోట్ల టఫ్ ఫైట్ ఉంటుందని సర్వే అంచనా వేసింది. మొత్తంగా ఏపీలో ఉన్న 175 స్థానాల్లో ఎన్డీఏ కూటమి 81 స్థానాలు కైవసం చేసుకుంటుందని, వైసీపీ 53 స్థానాల్లో గెలుస్తుందని, 41 స్థానాల్లో టఫ్ ఫైట్ జరుగుతుందని సర్వే అంచనా వేసింది.

# టీడీపీ నుండి వైసీపీలో చేరిన ఊడుమాల్పురం చెందిన 10 కుటుంబాలు





**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 19:** నంద్యాల మున్సిపాలిటీ పరిదిలోని ఊడుమాల్పురం గ్రామం నుండి వైపీపీకి చెందిన 10కుటుంబాలు టీడీపీలో చేరిన సంగతి తెలిసిందే. అయితే వీరందరిని నంద్యాల అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి భలవంతంగా టీడీపీ కండువాలు కప్పి చేర్చుకోవడం జరిగింది. తమకు ఇష్టంలేకుండా పార్టీని మార్చారని తమ తప్పు తెలుసుకున్నామని తెలియజేస్తూ మంగళవారం నంద్యాల వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయానికి నాడు టీడీపీలో చేరిన ఊడుమాల్పురం గ్రామానికి చెందిన కుటుంబాలు స్వచ్ఛందంగా వచ్చి మాజీ మంత్రి శిల్పామోహన్ రెడ్డి సమక్ష్యంతో సొంతగూటికి చేరారు. వీరందరికి మాజీ మంత్రి శిల్పామోహన్ రెడ్డి వైఎస్సార్సీపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. తప్పును తెలుసుకొని తిరిగి రావడం సంతోషంగా ఉందని వారికి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైసిపి నాయకులుతిక్కరెడ్డి,మురళీధర్ రెడ్డి,మంద పుల్లారెడ్డి,మల్లెల భాస్కర్ రెడ్డి,వెంకటేశ్వర రెడ్డి,కాశిరెడ్డి,మనోహర్, పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి శిల్పామోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ఊడుమాల్పురం గ్రామానికి చెందిన 10 కుటుంబాలను ఇటీవల నంద్యాల అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి భలవంతంగా వారికి కండువాలు కల్పి పార్టీలోకి మార్చడం జరిగిందని, ఇది సరికాదన్నారు. ఈ తప్పును తెలుసుకున్న వీరంతా నేడు స్వచ్ఛందంగా వైఎస్సార్సీపీ కార్యాలయానికి చేరవచ్చి తమ తప్పును తెలుసుకున్నామని తెలియజేసి పార్టీలోకి వచ్చేందుకు అవకాశం కల్పించాలని కోరడం జరిగిందన్నారు. సంతోషంగా వీరందరికి పార్టీ కండువాలు కల్పి ఆహ్వానించడం జరిగిందన్నారు. గ్రామంలో వైఎస్సార్ కాంగ్రేస్ పార్టీకి భలమై నాయకులుగా తిక్కారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, మురళిధర్రెడ్డి, పుల్లారెడ్డి కృ షిచేస్తున్నారని తెలిపారు. నిక్కచ్చిగా, నిస్వార్థంతో పనిచేస్తున్న నాయకులకు అభినందనలు తెలిపారు. ఊడుమాల్పురం గ్రామం నంద్యాల మున్సిపాలిటీలో చేర్చడం ద్వారా కొంత మేర అభివృద్ధిలో వెనకబడి ఉందని, త్వరలో ఈ గ్రామం అభివృద్ధికి శిల్పారవి చంద్రకిషోర్రెడ్డి కృషిచేస్తారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా శిల్పారవిచంద్ర కిషోర్రెడ్డిని, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని, పార్టీ కోసం అహర్నిషలు కృషిచేయాలని కోరారు.వైసీపీలో చేరిన వారు ఖాదర్, వుశేని, గుర్రప్ప, రఫీ, దస్తగిరి, జమాల్, సిద్దయ్య, షేక్షష, గిరి, రసూల్, బాష, లింగన్న, చాంద్, మౌలాలి, మద్దిలేటి, హరి, మహిళలు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ నంద్యాల ఆధ్వర్యంలో ప్రారంభం కాబోతున్న క్యాన్సర్ హాస్పిటల్

**- ఎంపీ పోచ బ్రహ్మనందరెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం**




**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 19:** నంద్యాల పట్టణంలోని ఉదయానందా హాస్పిటల్లో రేపు అనగా బుధవారం రోటరీ క్లబ్ ఆఫ్ నంద్యాల ఆధ్వర్యంలో క్యాన్సర్ హాస్పిటల్ ప్రారంభోత్సవం జరుగుతున్నదని క్లబ్ అధ్యక్షులు దండే దస్తగిరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి మరియు పి.డి.జి వడ్లమాని రవి, రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మాణిక్ పవర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగుతుందని, రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ నుండి గ్లోబల్ ఫండ్ కింద 50 లక్షలు ఉదయానంద హాస్పిటల్ కి క్యాన్సర్ పరికరాల కోసం మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ కైలాసనాద్ రెడ్డి మాట్లాడుతూ సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా మన నంద్యాలలోనీ ఉదయానందా హాస్పిటల్ నందు క్యాన్సర్ టెస్టింగ్ సెంటర్ ను రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం ఆనందాయకమని, ప్రజలందరూ కూడా క్యాన్సర్ టెస్టులు చేయించుకొని ముమ్ముందు క్యాన్సర్ బారిన పడకుండా ఆరోగ్యాన్ని రక్షించుకోవాల్సిందిగా తెలిపారు. అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, పి.డి.జి లు రామలింగారెడ్డి, శ్రీరామ్ మూర్తి చిన్నపరెడ్డి కార్యక్రమానికి హాజరు అవుతారని క్లబ్ సెక్రటరీ సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# 21వ వార్డుకు చెందిన పలు కుటుంబాలు టీడీపీని వీడి వైసీపీలో చేరిక







**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 19:** నంద్యాల పట్టణం 21వ వార్డు నూనెపల్లెకు చెందిన పలుకుటుంబాలు మాజీ మంత్రి శిల్పామోహన్ రెడ్డి సమక్ష్యంలో టీడీపీని వీడి వైసీపీలో చేరడం జరిగింది. వీరందరికి శిల్పా మోహన్ రెడ్డి సాదరంగా ఆహ్వానించి వైఎస్సార్సీపీ కండువాలు కప్పారు. ప్రత్యేకంగా కేక్ కట్చేసి గజమాలతో వైఎస్సార్సీపీలోకి చేరిన కుటుంబాలు మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి ఘనంగా సన్మానించి వేడుకలు నిర్వహించారు. పార్టీ భలోపేతానికి ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి విజయానికి కృ షిచేయాలని వారిని కోరారు.ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన సభ్యులు మాట్లాడుతూ... రాష్ట్రంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు అలాగే నంద్యాల పట్టణంలో ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్ రెడ్డి చేసిన అభివృద్ధి, శిల్పా కుటుంబం చేస్తున్న సేవాకార్యక్రమాలకు ఆకర్షితులైన తాము శిల్పాకుటుంబంతో నడవడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి తమ వంతు కృషిచేస్తామని తెలిపారు. పార్టీలో చేరిన వారు చిన్ననాగన్న, పెద్ద బాల స్వామి, బాలు, రాజు, రవి, కిషోర్, సుధాకర్, సుబ్బరాయుడు, మహిళలు పాల్గొన్నారు.

## శాంతిరామ్ విద్యార్థుల ఎక్స్పోలో ప్రతిభ



**ఆంధ్రప్రగతి/నంద్యాల మార్చి 19:**శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు పేపర్ ప్రెజెంటేషన్ ఎక్స్పోలో అత్యంత ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వి. సుబ్రమణ్యం గారు తెలిపారు. కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నంద్యాలలోని అర్.జీ.యం. ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన రిపుల్-2024 జాతీయ సాంకేతిక సదస్సులో శాంతిరామ్ ఈ.ఈ.ఈ. విభాగానికి చెందిన వాసీమ్, రఫీ విద్యార్థులు ఛాలెంజ్ ఇన్ ఎలక్ట్రిక్ వెహికిల్స్ అనే అంశంపైన పేపర్ ప్రెజెంటేషనలో ద్వితీయ బహుమతి సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల యం. డీ. యం. శివరాం, హెచ్ఓడీ వీరేశ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గిద్దలూరులో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు



**ఆంధ్ర ప్రగతి/గిద్దలూరు మార్చి 19:**సంజామల మండలం, గిద్దలూరు గ్రామంలోని శివాలయం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి మాట్లాడుతూ ప్రజలలో భక్తి చింతన కలిగించుటకు నిరంతరం గ్రామాలలో దేవాలయం కేంద్రంగా ప్రతి రోజు సాయంత్రం 6-00 గంటల నుండి 8-00 గంటల వరకు మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం మహాభారతం భగవద్గీతలపై ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజనలు, శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదటి రోజు శ్రీమద్రామాయణంపై స్వాత్మానంద స్వామి ధార్మిక ప్రవచనం చేశారు.ముందుగా ఇందుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బి.రామచంద్రారెడ్డి, అర్చకులు జంగం మహేశ్వరయ్య, కె.రామిరెడ్డి, టి.అన్నయ్య, జి. సుబ్బయ్య, జి.చెన్నారెడ్డి, కె.శివరామప్రసాద్, భజన మండలి సభ్యులు కె.రవికాంత్ రెడ్డి, జి.శివచెన్నారెడ్డి, కె.చంద్రశేఖం రెడ్డి, కె.శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొంతలపాడు గ్రామంలో యాగంటి ఈశ్వర స్వామి తిరుణాల సందర్భంగా ఘనంగా ఆటో రివర్స్ పోటీలు

**ఆంధ్ర ప్రగతి/ఓర్వకల్లు మార్చి 19:**ఓర్వకల్లు మండలం కొంతలపాడు గ్రామంలో యాగంటి ఈశ్వర స్వామి తిరుణాల సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో ఆటో రివర్స్ పోటీలు జిల్లా నాయకులు జి శ్రీధర్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కొంతలపాడు గ్రామంలో యాగంటి ఈశ్వర స్వామి తిరుణాల సందర్భంగా ఆటో రివర్స్ పోటీలు పెట్టడం జరుగుతుంది గ్రామాల్లో ఇలాంటి ఆటలు పోటీలు పెట్టడం వలన కులమతాలకు అతీతంగా అందరూ కలిసి పోయే పరిస్థితి ఉంటది అన్నారు అంతే కాకుండా గ్రామ సమస్యల వలన యువత ప్రశ్నించే తత్వం ఉండాలని అన్నారు అప్పుడే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని వారు చెప్పడం జరిగింది ఈ పోటీల్లో లొద్ది పల్లె గ్రామ ఆటో డ్రైవర్లు మొదటి బహుమతి ఇమ్మానుయేలు 5016 రెండో బహుమతి సుధాకర్3016 మూడో బహుమతి నవీన్2016 రూపాయలను మూడు బహుమతులను లొద్దిపల్లి ఆటో డ్రైవర్లు కైవసం చేసుకున్నారు .ఆటో యూనియన్ మండల నాయకులు గోరంట్ల నారాయణ స్వాములు నాగశేషులు మల్లీ మదర్ శేఖర్లు పాల్గొన్నారు.



# దేశ రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు ఇండియా కూటమిని గెలిపిద్దాం

**- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు పిలుపు**




**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 19:** దేశంలో మతోన్మాద వాదంతో. ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేటీకరణ చేస్తూ. రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ దేశాధ్యక్షుడు పాలన కోసం తహతహలాడుకునేందుకు ఉగ్రూతులో మరోసారి అధికారం రావాలని కుట్రలు పడుతున్న నరేంద్ర మోడీ యంత్రాంగాన్ని అడ్డుకట్ట వేసేందుకు దేశంలో ఇండియా కూటమి అభ్యర్థులను బలపరిచి గెలిపించాలని. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజనేయులు పిలుపునిచ్చారు. నంద్యాల జిల్లాలో ప్రభుత్వ అధికారులు ఎన్నికల కోడ్ ను సక్రమంగా అమలుపరిచే విధంగా ప్రయత్నించాలని తెలిపారు. నంద్యాల జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజనేయులు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి. ఎస్.బాబా ఫక్రుద్దీన్ సిపిఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాద్.ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి. సోమన్న. సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు.సిపిఐ జిల్లా సమితి సభ్యులు యన్నా.భార్గవ్.పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు. మాట్లాడుతూ.. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వము 10 సంవత్సరాల కాలంలో దేశంలో ఉన్న ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేటుపరం చేసేందుకు అంబానీ అధాని లాంటి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ పాలన సాగించారని. వంటగ్యాసు. పెట్రోలు డీజిల్ నిత్యాస ధరలు పెరిగినవాటిని అడ్డుకట్ట వేయకుండా. రైతుల సమస్య నిరుద్యోగ సమస్య మహిళలపై దాడులు నిర్వహిస్తున్న ఏమాత్రం పట్టించుకోకుండా తన వైఫల్యాలను కప్పిపుచ్చుకుంటూ అన్యోన్యంగా ఉన్న ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టి. ప్రతిపక్షాల మీద సిబిఐ ఈడీలను దాడులను నిర్వహిస్తూ భయభ్రాంతులతో రాజకీయ రాక్షస పాలన చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్వహించడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. రాష్ట్రంలో వైయస్సార్ పాలన అంటూ మాట తప్పును మడత తి ప్పనని ప్రజలకు అనేక హామీలు గుప్పరించి ఏ హామీలు సక్రమంగా అమలు పరచకుండా తూతూ మంత్రంలా నిర్వహిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి దాసోహం అంటూ రాష్ట్ర రాజధాని ఎక్కడ తెలియనీ యకుండా. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేస్తున్న పట్టించుకోకుండా. మద్యపానం నిషేధం అంటూ మహిళను మభ్యపెట్టిన వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తిరిగి అధికారం కోసం రానున్న ఎన్నికల్లో అనేక మోసపూరిత వాగ్దాలతో ముందుకు రాస్తున్నారని. టిడిపి జనసేన పార్టీలు తిరిగి అధికారం రావాలని రాజ్యాంగాన్ని పక్కదా రి పట్టిస్తున్న బిజెపి మతతత్వ పార్టీ పొత్తుతో ముందుకొస్తున్నారని ఇలాంటి వారి వల్ల దేశం రాష్ట్రం ప్రమాదంలో పడే అవకాశం ఉందని ఇలాంటి వారి అందరికీ సమాధానం చెప్పాలంటే ఇండియా కూటమిని గెలిపించి అధికారంలోకి తెచ్చేందుకు దేశ రాష్ట్ర ప్రజలందరూ తమ ఓటు తో తగిన సమాధానం చెప్పాలని పై నాయకులు పిలుపునిచ్చారు.

# ముస్లిం మైనారిటీల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తా...

**- రాష్ట్ర మైనారిటీ సెల్ కమిటీ జాయింట్ సెక్రెటరీ షేక్ గౌస్ పీరా**




**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 19:**ఇటీవల వైఎస్ఆర్సిపి రాష్ట్ర అనుబంధ విభాగ కమిటీలో నంద్యాల పట్టణం 35వ వార్డుకు చెందిన షేక్ గౌస్ పీరాను రాష్ట్ర మైనార్టీ సెల్ కమిటీ జాయింట్ సెక్రటరీగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే గృహంలో షేక్ గౌస్ పీరా మరియు ముస్లిం మైనారిటీ పెద్దలు, వార్డు ప్రజలు మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి ని కలిసి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా షేక్ గౌస్ పీర మాట్లాడుతూ...రాష్ట్ర మైనారిటీ సెల్ కమిటీ జాయింట్ సెక్రటరీగా తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, మాజీమంత్రి శిల్పా మోహన్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. పార్టీ తనను గుర్తించి ఈ పదవీ బాధ్యతలను అప్పజెప్పడం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి, ముస్లిం మైనార్టీల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంలో నంద్యాల పట్టణంలో ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి సారథ్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. ప్రతిపక్ష టిడిపి నాయకులు నంద్యాల పట్టణంలో అభివృద్ధి జరుగ లేదంటూ అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని, క్షేత్రస్థాయికి వెళ్లి చూస్తే అభివృద్ధి అంటే ఏంటో తెలుస్తుందన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేద ప్రజలకు ఎంతో సహకారం అందిస్తున్నారని తెలిపారు. కేవలం 35 వ వార్డులో ఇటీవల మూడు కోట్ల 65 లక్షలతో ప్రధా న సిసి రోడ్డు నిర్మించడం జరిగిందని. అలాగే వార్డులో అభివృద్ధి చేపట్టారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి విజయానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి పార్టీల ప్రతినిధులు సహకరించండి

**- పాణ్యం నియోజకవర్గ జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య....**



**ఆంధ్ర ప్రగతి/కర్నూలు, మార్చి 19:** పాణ్యం నియోజకవర్గంలోని కేంద్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనల ప్రకారం ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలని పాణ్యం నియోజకవర్గ ఈఆర్వో / జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సాధారణ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో, సంబంధిత అధికారులతో పాణ్యం నియోజకవర్గ ఈఆర్వో / జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా పాణ్యం నియోజకవర్గ ఈఆర్వో / జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండాకేంద్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనల ప్రకారం ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని సమీక్షకు హాజరైన రాజకీయ పార్టీ ప్రతినిధులకు జాయింట్ కలెక్టర్ సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం నియమావళి ప్రకారం అసెంబ్లీ నియోజకవర్గానికి పోటీ చేసే అభ్యర్థి 40 లక్షల రూపాయలకు మించి ఖర్చు చేయరాదన్నారు. అభ్యర్థులు ప్రచార నిమిత్తం వినియోగించే బ్యానర్లు, జెండాలు, టోపీలు, వివిధ మాధ్యమాల ద్వారా ప్రచారం నిర్వహించే అడ్వర్టైజ్మెంట్స్ లకు సంబంధించిన రెట్ కార్డు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. సంబంధిత రేటింగ్ కార్డు ప్రకారమే తొలుతగా అనుమతి తీసుకొని ప్రచారాలు నిర్వహించుకోవాలన్నారు. పార్టీ అభ్యర్థులు పర్మిషన్ తీసుకున్న ప్రకారమే ఖర్చు చేయాలన్నారు. పార్టీల అభ్యర్థులు సభలు, సమావేశాలు నిర్వహించాలనుకుంటే 48 గంటల ముందే అనుమతులు తీసుకొని సభలు నిర్వహించుకోవాలన్నారు. యం సి సి, ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో వ్యూయింగ్ టీం, తదితర టీములు నియోజకవర్గంలో పర్యవేక్షిస్తుంటారన్నారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు ఆన్లైన్లో వివిధ రకాల పర్మిషన్ల కొరకు ఎలా దరఖాస్తు చేసుకోవాలనే విషయంపై పి పి టి ద్వారా రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలియజేశారు.కొంతమంది రాజకీయ పార్టీ ప్రతినిధులు మాట్లాడుతూ నియోజకవర్గంలో కొన్ని ప్రాంతాల్లో ఎన్నికల కోడ్ ప్రారంభమైన ఇంకా కొంతమంది రాజకీయ నాయకుల ఫోటోలు అలాగనే ఉన్నాయని అన్నారు. అటువంటివి ఏమైనా ఉంటే మా దృష్టికి తీసుకొని వస్తే తక్షణమే వాటిని మూసివేయిస్తామని జాయింట్ కలెక్టర్ తెలియజేశారు. నియోజకవర్గంలోని ఏ ఈ ఆర్ ఓ లు.. వారికి సంబంధించిన సిబ్బందితో సమన్వయంతో వ్యవహరించి ఎన్నికల విధుల్లో ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా నిర్వహించాలన్నారు. యం సి సి, ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో వీవింగ్ టీం, తదితర టీముల నెంబర్ లందరూ ఎన్నికలలో నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో మండల తహశీల్దారులు ఓర్వకల్లు - నటరాజ్, పాణ్యం - ఫణి కుమార్, గడివేముల తహసిల్దార్ , టిడిపి పార్టీ తరఫున ప్రశాంత్ రెడ్డి, వైయస్సార్ సిపి పార్టీ తరఫున సురేష్ ,సిపిఎం పార్టీ తరఫున రామ కృష్ణ, బిఎస్పి పార్టీ తరఫున చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి చిన్న సంఘటనను వీడియోగ్రఫీ తీయాలి

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, మార్చి 19:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం సూచనల మేరకు ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్, స్టాటిస్టిక్ సర్వైలెన్స్ టీమ్స్, వీడియో సర్వైలెన్స్ టీమ్స్ వీడియోగ్రాఫర్లు ఎన్నికలకు సంబంధించిన ప్రతి చిన్న సంఘటనను వీడియోగ్రఫీ చేయాలని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి సూచించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వైయస్సార్ సెంటినరీ హాలులో అన్ని టీమ్ ల వీడియో గ్రాఫర్ల ఇచ్చిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సాధారణ ఎన్నికల్లో భాగంగా ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి, వీఎస్టి టీమ్ ల వీడియోగ్రాఫర్లు నిష్పక్షపాతంగా, పార్టీలకతీతంగా ప్రతి చిన్న సంఘటనను వీడియోగ్రఫీ తీసి సంబంధిత టీమ్ ల అధికారులకు ఇవ్వాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి వ్యతిరేకంగా ఉన్న ప్రతి అంశాన్ని చిత్రీకరించాలన్నారు. అలాగే అభ్యర్థుల ప్రచారానికి సంబంధించిన సమావేశాలు, సమావేశానికి హాజరైన ప్రజలు, సమావేశానికి అయ్యే ఖర్చు, ఓటర్లకు పంపిణీ చేసే వస్తువులు, వినియోగించిన వాహనాలు తదితరాలన్నింటినీ వీడియోగ్రఫీ చేయాలన్నారు. ఎన్నికల సజావు నిర్వహణకు నిష్పక్షపాత వీడియోగ్రఫీ కీలకమన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ప్రతి ఒక్కరికి షాడో టీం ఏర్పాటు చేస్తామని... ఎన్నికల ఉల్లంఘనకు సంబంధించి సాక్షాదారులతో వీడియోగ్రఫీ ఉంటే రిపోర్ట్స్ ఆధారంగా ప్రతిపాదనలు సిద్ధం చేసి ఈసీఐ కు పంపుతామన్నారు. వీడియో గ్రాఫర్లు షిఫ్ట్ ల ప్రకారం సంబంధిత టీమ్ ల అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు ఈ సమావేశంలో ఎస్ డి సి కామేశ్వరరావు వీడియోగ్రఫీ తీయాల్సిన అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విశదీకరించారు. డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, మైనింగ్ శాఖ ఏడి రామచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పాణ్యం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌ను సస్పెండ్ చేయాలి

**ఆంధ్ర ప్రగతి/పాణ్యం మార్చి 19:** నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గ కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ని వెంటనే సస్పెండ్ చేయాలని ఆర్ ఐ మహేశ్వర్ రెడ్డికి విద్యార్థులతో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిని ప్రతాప్ ఆధ్వర్యంలో సమస్యలతో కూడినటువంటి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విగ్నేష్ అనే విద్యార్థి బీకాం ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు . నిన్నటి దినమున కళాశాల ఆవరణంలో ఫోన్ మాట్లాడుతున్న సమయంలో సార్ క్లాసులోకి రమ్మన్నారు వస్తాను సార్ అని విద్యార్థి అన్నారు. విద్యార్థి క్లాసు లోపలికి వెళ్ళిన వెంటనే విద్యార్థిపై నోటితో చెప్పలేని విధంగా బూతులు మాట్లాడుతూ క్లాస్ రూమ్ లో ఉన్నటువంటి విద్యార్థులు ముందర విద్యార్థి యొక్క మనోభావాలు దెబ్బ తినే విధంగా మాట్లాడడం జరిగిందని విద్యార్థి ఎస్ఎఫ్ఐకి తెలియజేశాడు. చెడు విద్యార్థులను మంచిగా మలచడమే గురువు యొక్క ప్రత్యేక లక్షణం కానీ ఇక్కడున్నటువంటి గురువు డిగ్రీ ప్రిన్సిపాల్ విద్యార్థులకు చెడు




బోధన చేస్తూ చెడు మాటలు నేర్పించడం జరుగుతుంది. అదేవిధంగా విద్యార్థులను కాలేజీ నుంచి సస్పెండ్ చేస్తా అంటూ బెదిరింపులకు గురి చేయడం సరికాదని వారన్నారు. విద్యార్థి తప్పు చేస్తే తప్పుని సరిదిద్దుకునే అవకాశం కల్పించాలి తప్ప వారి మనోభావాలు దెబ్బ తినే విధంగా మానసిక హింసకు గురి చేయరాదని వారన్నారు. విద్యార్థి విషయం ఎస్ఎఫ్ఐ వారికి తెలియజేసినందుకు విద్యార్థిపై పోలీస్ స్టేషన్లో కేసు పెడతా అంటూ బెదిరించడం జరిగింది. భారత విద్యార్థి ఫెడరేషన్ గా కళాశాల వారికి మేము తెలియజేస్తున్నాం ఈ విద్యార్థికి ఎటువంటి నష్టం జరిగిన ఎస్ఎఫ్ఐ గా మేము ముందుండి పెద్ద ఎత్తున ఉద్యమానికైనా సిద్ధమవుతామని వారికి తెలియజేస్తున్నాం. విద్యార్థి భవిష్యత్తు నాశనం అయితే తన కుటుంబాన్ని ఆర్థిక భారాన్ని డిగ్రీ ప్రిన్సిపల్ వారే పోర్టు బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ వెంకటాద్రి మరియు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిజన హక్కుల సాధనకై ఉద్యమిద్దాం

**- ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్**

**ఆంధ్ర ప్రగతి/కర్నూలు మార్చి 19:** అట్టడుగున నివసిస్తున్న గిరిజనులు ఐక్యమత్యంతో ఉండి గిరిజనుల హక్కుల సాధనకై ఉద్యమించాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ పేర్కొన్నారు. మంగళవారం కర్నూలు జిల్లా స్థానిక సూరజ్ గ్రాండ్ ప్రైవేట్ హోటల్ నందు గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ ఆధ్వర్యంలో జిల్లా నూతన అధ్యక్షుడిని ఎన్నుకున్నారు. కర్నూలు జిల్లా పార్లమెంట్ అధ్యక్షులుగా పత్తికొండ నియోజకవర్గానికి చెందిన వై రామాంజనేయులు (ఎరుకల కమ్యూనిటీ) ఉపాధ్యక్షుడిగా వై హరి లను గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్



కండువా కప్పి కమిటీలోకి ఆహ్వానించారు. సంఘంలో ఉన్న విధివిధానాల, సిద్ధాంతాల గురించి క్లుప్తంగా వివరించి చెప్పారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలోని గిరిజన హక్కుల కోసం వారి ఆత్మ గౌరవమే లక్ష్యంగా జిపిఎస్ ఎంతో కృషి చేస్తుందని కొనియాడారు. అదే విధంగా గిరిజనుల హక్కులు ఆటంకం కలిగిస్తే అప్పటికప్పుడే వెంటనే జిపిఎస్ సంఘం వారి హక్కుల కోసం కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్రంలోని ఉన్న ప్రతి ఒక్క గిరిజనుడు ఐక్యంగా ఉండి జాతి కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఏ సమస్య వచ్చినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు వారి అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కాకుండా తెలంగాణ కర్ణాటక రాష్ట్రాల్లో జిపిఎస్ సంఘం ప్రతి జిల్లా కమిటీలు వేశామని తెలిపారు. ఐదేళ్ల సంవత్సరకాలంలో అనేక సమస్యలు పురస్కరించామని అధికారుల దృష్టికి తీసుకెళ్లి గిరిజనులకు న్యాయం చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగోడు మండల అధ్యక్షుడు స్వామి నాయక్, హరికృష్ణ, కటారి కృష్ణ, నూతన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ అభ్యర్థి 95 లక్షలు, అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేసే అభ్యర్థి 40 లక్షల ఖర్చుకు మించి ఉండరాదు

**- జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు**

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, మార్చి 19:** 2024 సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు భారత ఎన్నికల సంఘం సూచించిన ఎన్నికల ప్రవర్తన నియమావళిని తు.చ తప్పక పాటించి సహకరించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.కె. శ్రీనివాసులు రాజకీయ పార్టీల ప్రతినిధులను సూచించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో ఎన్నికల నిర్వహణ, రాజకీయ పార్టీ అభ్యర్థులు చేయాల్సిన ఖర్చులపై జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డితో కలిసి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఎ. పద్మజ, కాంగ్రెస్ పార్టీ తరపున సయ్యద్ రియాజ్ భాష, తెలుగుదేశం పార్టీ ప్రతినిదులు శివరామిరెడ్డి, , బిఎస్పి తరపున శ్రీనివాసులు, వైయస్సార్సీపి తరపున అనిల్



అమృత రాజు, సిపిఐ(ఎం) పార్టీ తరపున పూల నరసింహులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు మాట్లాడుతూ సాధారణ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో 18-04-2024 ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్ల స్వీకరణ కు చివరి తేది 25-04-2024, నామినేషన్ల పరిశీలన 26-04-2024, నామినేషన్ల ఉపసంహరణ 29-04-2024, పోలింగ్ తేది 13-05-2024, కౌంటింగ్ తేది 04-06-2024 ఉంటుందన్నారు. ఈ మేరకు పోటీ చేసే అభ్యర్థుల ఖర్చు వివరాలను లెక్కించేందుకు ఐదు రకాల టీం లను ను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3 ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్, 10 స్టాటిస్టిక్ సర్వైలెన్స్ టీమ్స్, వీడియో సర్వైలెన్స్ టీమ్స్ పర్యవేక్షిస్తాయని దీంతోపాటు పెయిడ్ న్యూస్ రేట్లను, సమావేశాల నిర్వహణకు, హాజరయ్యే ప్రజలు ఖర్చు పెట్టే అల్పాహార, భోజనం రేట్లు, ఇతర రిఫ్రెష్మెంట్లను నిర్ధారించిన రేట్లకు లెక్క కట్టి సంబంధిత పార్టీ లేదా అభ్యర్థి ఖాతాలో పొందుపరుస్తామని కలెక్టర్ తెలిపారు. పార్లమెంటరీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి ఖర్చు 95 లక్షల రూపాయలకు, అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేసే అభ్యర్థి ఖర్చు 40 లక్షల రూపాయలకు మించరాదని కలెక్టర్ తెలిపారు.

## బాబుజి నగర్‌లోని ఎస్సీ కాలనీలో పర్యటించిన తెలుగుదేశం పార్టీ నాయకులు






**ఆంధ్ర ప్రగతి/నంద్యాల రూరల్ మార్చి 19:** నంద్యాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసి రెడ్డి ఇరువురు ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న నాయకులునంద్యాల జిల్లా నంద్యాల మండలంలోని బాబూజీ నగర్ లో ఎస్సీ కాలనీలో వందలాది మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ నాయకులకు ఘనస్వాగతం పలికారు, పూలమాలలతో శాలువాలతో గౌరవంగా సత్కరించారు. ఇంటింటి ప్రచారంలో నాయకులు పాల్గొన్నారు ఈ నేపథ్యంలో నాయకులు మాట్లాడుతూ.. నిన్నటి నిర్లక్ష్యాన్ని చేదిస్తూ రేపటి భవితవ్యానికి భరోసా ఇస్తూ తెలుగుదేశం పార్టీ నంద్యాల నియోజకవర్గం ఇన్చార్జి ఎన్ ఎమ్ డి ఫరూక్ ,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది తులసి రెడ్డి గారు ఆ గ్రామ ప్రజలకు అన్ని విషయాలలో అండగా ఉంటూ గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది వంకీరి రామచంద్రుడు, పటాన్ జాకిర్, టీ.టీ.ఆర్ అసోసియేట్ సభ్యులు, తదితరులు ఎస్సీ కాలనీలో సుమారు 400 కుటుంబాలను కలిశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది వంకి రి రామచంద్రుడు, పెరుమాళ్ళ రాముడు, దానమయ్య, రాజకుమార్, డ్రైవర్ నారాయణ, రామసుబ్బయ్య, నాగేశ్వరరావు, మట్టి నాగరాజు, దొరకొండ లక్ష్మీదేవి, రామలక్ష్మమ్మ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మోదీ, అమిత్ షా సూచిస్తే ఎంపీగా పోటీ చేస్తా..: పవన్ కళ్యాణ్

**ఆంధ్ర ప్రగతి/మంగళగిరి మార్చి 19:** కాకినాడ ఎంపీ అభ్యర్థిగా తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌ను జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ప్రకటించారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పిఠాపురం నియోజకవర్గ నేతలతో పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారు. సమావేశం అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. తన కోసం ఉదయ్ ఎంతో త్యాగం చేశారని తెలిపారు. అందుకే ఉదయ్‌కు ఎంపీ సీటు కేటాయిస్తున్నానని తెలిపారు. తాను పిఠాపురం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని చెప్పారు. అయితే మోదీ, అమిత్ షా సూచిస్తే మాత్రం కాకినాడ ఎంపీగా పోటీ చేస్తానని స్పష్టం చేశారు. అప్పుడు ఉదయ్, తాను స్థానాలు మార్చుకుంటామని తెలిపారు. ఈ రెండు స్థానాలు తమకు కీలకమని పేర్కొన్నారు. 21 ఎమ్మెల్యేలు, 2 ఎంపీలు సీట్లు జనసేన గెలిస్తే.. దేశం మొత్తం ఏపీవైపు చూసేలా చేస్తా అని తెలిపారు.

# ప్రభుత్వ వాణిజ్య స్థలాల్లో రాజకీయ హోర్డింగులను అనుమతించవద్దు

**- రోడ్ల పక్కనున్న హోర్డింగులను అన్ని రాజకీయపార్టీలకు సమానంగా కేటాయించాలి - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా**

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, మార్చి19:** ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థలకు చెందిన వాణిజ్య స్థలాల్లో ఎటువంటి రాజకీయ ప్రకటనలు, హోర్డింగులు, పోస్టరులు, బ్యానర్లను అనుమతించ వద్దని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ ముఖేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు తీరును అన్ని జిల్లా ఎన్నికల అధికారులతో రాష్ట్ర సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమీక్షించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోనున్న నేపథ్యంలో రాజకీయ ప్రకటనలు, పోస్టర్లు, హోర్డింగులు, బ్యానర్ల ప్రదర్శన విషయంలో జిల్లా ఎన్నికల అధికారులు ఎంతో అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు విరుద్దంగా ఎటువంటి రాజకీయ ప్రచారాన్ని అనుమతించవద్దని సూచించారు. ప్రైవేటు భవనాలపై వాల్ పెయింట్స్ కు ఎటు వంటి అనుమతిలేదని, ఇప్పటికే ఉన్నవాటిని వెంటనే చెరిపించేయాలన్నారు. ప్రభుత్వ అనుమతితో ప్రైవేటు భవనాలపై ఇప్పటికే ఉన్న పెద్ద హోర్డింగులు, కటౌట్ల భద్రతను, నిర్మాణ స్థిరత్వాన్ని ఒక సారి పరిశీలించాలని, స్ట్రక్చర్ లో ఏమాత్రం దృఢత్వం లేకపోయినా ప్రకటనలకు అనుమతించవద్దన్నారు. సరిహద్దు రాష్ట్రాల నుండి లిక్కరు, ఓటర్లను ప్రభావితం చేసే పలు రకాల వస్తువుల అక్రమ రవాణాను నియంత్రించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఇందులో భాగంగ సరిహద్దు ప్రాంతాల్లో శాశ్వత ప్రాతిపదికన చెక్ పోస్టులు ఉన్న చోట వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షణను పెంచాలని ఆదేశించారు. రాజయ పార్టీలు ఉద్యోగులకు, ఓటర్లకు నగదు, బహుమతులు వంటి తాయిలాలు పంపిణీ చేసే అంశాన్ని తీవ్రంగా పరిగణించాలని, అటు వంటి చట్టవ్యతిరేక కార్యక్రమాలను నియంత్రించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. సి-విజిల్ ఫిర్యాదులను నిర్ణీత సమయంలో శతశాతం పరిష్కరించాలని, ఎలక్ట్రానిక్ సీజర్ మేనేజ్మెంట్ వ్యవస్థను పెద్ద ఎత్తున వినియోగించుకునేలా ఎన్ఫోర్స్మెంట్ ఏజన్సీలపై వత్తిడి పెంచాలన్నారు. ఇంకా కొన్ని జిల్లాల నుండి జిల్లా ఎన్నికల నిర్వహణ ప్రణాళికలు అందలేదని, వాటిని వెంటనే తమకు అందజేయాలని ఆదేశించారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే లోపే ఎన్నికల సిబ్బందికి మరో ఒకటి రెండు సార్లు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించే అంశంపై జిల్లా ఎన్నికల అధికారలు దృష్టి సారించాలన్నారు.

